# భ్రూణ హత్య

## ఏ.సువర్ణ



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆ రోజు ప్లాటినమ్ జూబ్లీ జరుపుకుంటోంది. ఇన్‌స్టిట్యూట్ అంతా రంగు రంగు దీపాలతో అలంకరించారు.

సభకని ప్రత్యేకంగా ఆరుబయట షామియానా వేసి వేదిక వేశారు. భారత ఉపరాష్ట్రపతి, సంస్థ స్థాపకులు ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ వేదిక మీద ఆశీనులై ఉన్నారు.

స్వాగతోపన్యాసం తరువాత టాటా విగ్రహానికి పూలమాల వేశారు. ఉపరాష్ట్రపతి జ్యోతి వెలిగించి సభని ప్రారంభించారు.

డెబ్బై అయిదేళ్ల కిందట అప్పటి మైసూరు మహారాజా నరసింహరాజ ఒడయారు ఈ స్థలం ఉచితంగా ఇస్తే సైన్సులోని రహస్యాలు తెలుసుకునేందుకు ప్రయోగాలు చేసేందుకు ఈ సెంటరు కట్టారు.

అప్పటి నుంచీ దేశంలోని నలుమూలలా ఉన్న ఎంతో మంది ప్రతిభావంతులైన సైన్సు విద్యార్థులు ఈ విజ్ఞాన ప్రయోగశాలలో ప్రయోగాలు చేసి ఎన్నో కొత్త విషయాలు కనుక్కున్నారు.

వాళ్లు అట్లా కనిపెట్టిన కొత్త విషయాలు థీసెస్ రాసి ప్రపంచానికి తెలియపరిచారు. ఇక్కడ డాక్టరేట్ తీసుకున్న వాళ్లని ఎంతో మందిని విదేశీ విశ్వవిద్యాలయాలు ఆహ్వానించి ప్రొఫెసర్, ఉద్యోగాలిచ్చాయి, ఇంకా కొత్త విషయాలు కనిపెట్టమన్నారు.

ఎంతోమంది ప్రముఖులు ఇన్‌స్టిట్యూట్‌ని పొగిడి మాట్లాడారు.

ఆఖరున అధ్యక్షోపన్యాసంలో సంస్థ అధ్యక్షుడు ఇంత పెద్ద ఇన్‌స్టిట్యూట్‌కి ఆడిటోరియం లేకపోవడం పెద్ద లోపం అని ఆడిటోరియం కట్టేందుకు యాభై లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. సభ్యులందరి కరతాళ ధ్వనులతో హాలు మారుమోగింది.

పద్మా సుబ్రహ్మణ్యం భరతనాట్యంతో ప్లాటినమ్ జూబ్లీ వేడుక ముగిసింది.

అంత గొప్ప ఇన్‌స్టిట్యూట్ నుంచి డాక్టరేట్ పట్టా పొందినందుకు నందిత గర్వపడుతూ ఇంటికొచ్చింది.

"అరే ! పన్నెండు దాటుతున్నా ఇంకా అన్నం తినకుండా నా కోసం కూర్చున్నారా..." అని కాళ్లు, చేతులు, మొహం కడుక్కువచ్చింది నందిత. ఇద్దరూ భోజనాలు చేసి పడుకునేసరికి ఒంటిగంట అయింది.

మర్నాడు పొద్దున నిద్రలేచిన నందితకి కడుపులో తిప్పినట్లుగా ఉంది. 'రాత్రి పొద్దుపోయి భోజనం చేసినందు వల్ల వికారం పెడుతోందేమో' అనుకుని కాలకృత్యాలు తీర్చుకుంది.

కాఫీ తాగీ తాగగానే అంతా వాంతి అయిపోయింది.

అప్పుడు నందితకి ఏదో అనుమానం వచ్చింది. వెంటనే చంద్రిక నర్సింగ్ హోమ్‌కి వెళ్లింది. చంద్రిక పొద్దుటి అపాయింట్‌మెంట్లకి అటెండ్ చెయ్యడంలో బిజీగా ఉంది.

తొమ్మిది గంటలకి బయటికొస్తూనే నందితను చూసి "హాయ్ నందీ !" అన్న చంద్రికను మధ్యలోనే — "హాయ్ చెప్పడానికి రాలేదే. ముందర నన్ను చెకప్ చెయ్యి."

"ఐ డోంట్ వాంట్ దిస్ ఫేటస్.." దాదాపు అరిచినట్లుగా అంది నందిత. టెస్టింగ్ టేబుల్ మీద నుంచి కిందికి దిగి — "కమాన్ చంద్రీ ! నా కిప్పుడే అబార్షన్ చెయ్యవే." చీర కుచ్చెళ్లు సరిచేసుకుంటూ అంది నందిత.

"వద్దే... ఈసారి మగపిల్లాడేనే..."

"నాకు మగా వద్దు, ఆడా వద్దు. నేను వద్దనుకున్నా నాకు తెలీకుండా నా గర్భంలోకి ప్రవేశించిన ఈ పిండాన్ని ముందర నా గర్భంలోంచి తొలగించవే. లేకపోతే నాకు పిచ్చెక్కుతుంది." పూనకం వచ్చిన దానిలా ఊగిపోతూ అన్నది నందిత.

"రిలాక్స్... నందీ .. రిలాక్స్. ఇప్పుడేం కొంప మునిగేపని జరిగిందని ఇట్లా గొడవ పెడుతున్నావు?

"నీకే పదిమందీ లేరు. మూడో బిడ్డేగా. ముగ్గురు బరువు కారు."

"నాకు బరువేనే. పది రోజుల భ్రూణమే బరువనిపిస్తోంటే పది నెల లెట్లా మొయ్యగలనే !"

"ఇద్దరమ్మాయిల తరవాత పుట్టే అబ్బాయినెవరైనా వద్దంటారుటే !"

"నేను అంటున్నానుగా. నాకు కొడుకు పుట్టాలనే కోరికా లేదు. లేడే అన్న బాధా లేదు.

"కమాన్ లెట్ మి ఫస్ట్ అబార్షన్... టు మీ..."

"లేడికి లేచిందే పరుగన్నట్లు అంత తొందర పనికిరాదు. ప్రస్తుతం ఇంటి కెళ్లు. చంద్రుడు నువ్వు కలిసి రెండు మూడు రోజులు బాగా ఆలోచించుకోండి."

ఆ మాట వినేసరికి నందితకి చర్రున కోపం వచ్చేసింది.

"మధ్య చంద్రునితో ఆలోచించేదేముందే — నా శరీరం నా ఇష్టం. పిండాన్ని మొయ్యవలసినదాన్ని నేను. కానీ చంద్రుడు కాడే."

"ఓకే... ఓకే... నువ్వే రెండు రోజులు బాగా ఆలోచించుకో. అప్పుడూ ఈ నిర్ణయంలో మార్పు లేదంటే అప్పుడు రా. తప్పకుండా అబార్షన్ చేస్తాను. సరేనా !" అని స్నేహితురాలికి నచ్చచెప్పి బయటికి తీసుకొచ్చింది చంద్రిక. అవును. వాళ్లిద్దరూ ప్రాణ స్నేహితులు.

ఇద్దర్నూ పక్క పక్క ఇళ్లలో ఒకే రోజున పుట్టారు. కలిసిమెలిసి తిరిగారు, ఆడుకున్నారు, కొట్టుకున్నారు, తిట్టుకున్నారు, పోట్లాడుకున్నారు. ఒకే కంచంలో తిని, ఒకే మంచంలో పడుకుని పెరిగారు. పెద్దవాళ్లయ్యారు.

ఒకే స్కూల్లో ఒకే క్లాసులో చదువుకున్న వాళ్ల దారులు కాలేజీలో వేరైనాయి. నందిత ఎంఎస్‌సి డిస్టింక్షన్‌లో పాసై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో రీసెర్చి చేసి డాక్టరేట్ తీసుకుంది.

చంద్రి ఎంబిబిఎస్ పాసై గైనకాలజీలో ఎండి చేసింది.

ఆడవాళ్ల గర్భాలలోకి బలవంతంగానో, వద్దనుకున్నా, అజాగ్రత్త, పొరపాటుల వల్లనో పురుషుని స్పెర్మ్ ప్రవేశించి పిండంగా రూపుదిద్దుకున్న అక్కరలేని పిండాల్ని వాళ్ల గర్భాలలోంచి సురక్షితంగా తొలగించి వారిని బాధల నుంచి విముక్తులను చేసి, సమస్యలను పరిష్కరిస్తుంది.

"చంద్రుడుగారూ ! నందితను ఇంటికి తీసుకెళ్లండి" అని రిసెప్షన్‌లో కూర్చున్న నందిత భర్తతో చెప్పింది చంద్రిక.

"పద నందీ ! ఇంటి కెడదాము" అన్న భర్త మీదికి మళ్లింది నందిత కోపం.

అంతే ! అది నర్సింగ్ హోమ్ అని కూడా చూడకుండా మొగుడి మీద విరుచుకుపడింది.

"ఆరేళ్ల నుంచీ మొత్తుకుంటున్నాను. వినకుండా మళ్లీ నన్నీ స్థితికి కారణం నువ్వేగా !" అన్న భార్య మాటలు చంద్రునికి కోపం తెప్పించలేదు కానీ, అందులో ఉన్న నిజం చురుక్కుమంది.




## బాలీవుడ్ బాణీ

### ప్రేమలో 'పూర్' కపూర్!

పూజాభట్‌తో పోల్చి చూసినప్పుడు కరిష్మాకపూర్ అన్ని విషయాలలోనూ చాలా పూర్ అనే చెప్పాలి. ఇప్పటివరకు ఫెయిలైన రెండు ప్రేమ వ్యవహారాలు చూస్తే, కరిష్మా ఈ విద్యలో ఎంత తెలివితక్కువదో అర్థమవుతుంది. మొదట ఆమె అజయ్ దేవగన్‌తో సరసాలు సాగించింది. కరిష్మాను మోసం చేయడమే కాకుండా, ఆమెపై అవాకులు, చెవాకులు పేలి అజయ్ తన స్థాయి ఏమిటో రుజువు చేసుకున్నాడు. తాజాగా సల్మాన్ ఖాన్ నుంచి పాపం ఆమెకు అలాంటి చేదు అనుభవం ఎదురైంది. ప్రేమలో ఎదురుదెబ్బలు తినడం కపూర్ కుటుంబానికి మామూలేనని సరిపెట్టుకుందామా?

మసూద్ అన్సారి



"ఆ లెక్కల మాస్టార్ని మా బాబు పుట్టిన రోజుకు పిలవటం నాదే పొరపాటు!" చెప్పాడు రామ్.

"ఏమైంది?" అడిగాడు శ్యామ్.

"పోయినేడు వచ్చినప్పుడు 'నూరేళ్లు సుఖంగా వర్ధిల్లు బాబూ!' అని దీవించి, ఈసారి 'తొంభై తొమ్మిదేళ్లు సుఖంగా వర్ధిల్ల'మని లెక్కగట్టి మరీ దీవించాడు."

అండె అనిత (చిత్తూరు)



## కన్నడంలోకి చిరంజీవి!

కన్నడ చిత్రం 'సిపాయి'లో ప్రత్యేక పాత్ర ధరించిన చిరంజీవికి, కర్ణాటక రాష్ట్రంలో లక్షలాది మంది అభిమానులున్నారు. కన్నడ హీరో రవిచంద్రన్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న 'సిపాయి' కొనుగోలుకు బయ్యర్స్ ఎగబడుతున్నట్టు వినికిడి. సిపాయి తెలుగు అనువాదం కోసం పలువురు నిర్మాతలు పోటీపడుతున్నారు. ఆ సినిమాలో మెగాస్టార్ అద్భుతంగా నటించాడని కన్నడ పరిశ్రమలో వినికిడి. త్వరలో చిరంజీవి కన్నడంలో హీరోగా నటించినా ఆశ్చర్యపడనక్కర్లేదు.

ఎస్.ఆర్ (హైదరాబాదు)



"కాఫీ ఇమ్మంటారా?" ఆఫీసు నుండి ఇంటికొచ్చిన భర్తను అడిగింది భార్య.

"కాస్త విషమియ్యి" అన్నాడు విసుగ్గా.

"పంచదార వేశా? వెయ్యకుండానా?" పరగ్గా అడిగింది భార్య.

"???"

కలపర్తి సత్యం (ఏలూరు)

"ప్లీజ్ నందీ ! ఇంటి కెళ్లి మాట్లాడ్డుకుందాం పద" అని భార్యని చెయ్యి పట్టుకుని తీసుకొచ్చి స్కూటరు వెనకాల కూర్చోపెట్టుకుని ఇంటికి తీసుకొచ్చాడు చంద్రుడు.

ఆ రాత్రి పన్నెండు అయినా నందితకి నిద్రపట్టక అటు, ఇటు తిరిగి తిరిగి పడుకుని పొత్తి కడుపు మీద చెయ్యి వేసుకుంది.

పదిహేను రోజుల కిందట వరకు ఇందులో ఏమీ లేదు, ఖాళీగా ఉంది. ఇప్పుడు ... ఇప్పుడు.. ఇందులో పదిహేను రోజుల భ్రూణం.. ఓ మై గాడ్ ! ఇదెట్లా జరిగింది? ఎంతో జాగ్రత్తగా ఉన్నా.

'ఆ ! ఆ రోజు బాగానే గుర్తుంది. కానీ ఆ రోజుకి నీళ్లు పోసుకుని పధ్నాలుగు రోజులైందన్న విషయమే మరచిపోయాను. ఎట్లా అంత ఒళ్లూ పై తెలీకుండాపోయింది?'

చంద్రుడు ఆరు నెలలు ఆస్ట్రేలియాలో ఉండి ఆ రోజే తిరిగి వచ్చాడు. దీర్ఘకాల విరహం ఒళ్లు పై తెలీకుండా చేసింది.

"ఇద్దరం కలిసి అనుభవించిన సుఖానికి ఫలితం నేను మాత్రం అనుభవిస్తున్నాను. చంద్రుడి కే బాధా లేదు." పక్కన పడుకుని గురకలు పెడుతున్న చంద్రుని వంక చూస్తూ కసిగా అనుకుంది.

'ఇద్దరు పిల్లల్ని మోసి కనడానికి నేనేం బాధపడలేదు. రెండేళ్ల వరకూ రాదనుకున్న ఫ్రాన్స్‌లో పోస్టు డాక్టరేట్ చేసేందుకు స్కాలర్‌షిప్ ఆ సంవత్సరం చంద్రుడికి, నాకూ వచ్చింది.

'అప్పటికి మూడు నెలల భ్రూణం ఇక్కడ పెరుగుతోంది. ప్రెగ్నెంటునని రీసెర్చికి నన్ను నిరాకరించారు. చంద్రుడు ఒక్కడే వెళ్లాడు. అప్పుడు నాలోని భ్రూణం నేను ఫ్రాన్స్ వెళ్లకుండా చేస్తే ఇప్పు డీ పిండం కారణం అవుతుందల్లే ఉంది.

అనితని సిజేరియన్ చేసి తీసింది చంద్రిక.

"ఎట్లాగూ పొట్ట కోశావు కదుటే. ఇంకపైన నాలో పిండాలు రూపం పోసుకోకుండా ఆపరేషన్ కూడా చేసెయ్యవే. ఇద్దరు పిల్లల్ని కన్నానుగా" అని ఎన్ని విధాల చెప్పినా చంద్రిక వినలేదు.

"భర్త కూడా ఒప్పుకుని సంతకం పెడితే కానీ ఆపరేషన్ చెయ్యడానికి రూల్స్ ఒప్పుకోవు" అని ఆపరేషన్ చెయ్యలేదు.

'వాట్ బ్లడీ రూల్స్... గర్భం ధరించేది నేను. తొమ్మిది నెలలు మోసి కనేదాన్ని నేను. మధ్యలో చంద్రుడి సంతకం లేనిదే రూల్స్ ఒప్పుకోవుట."

అదే విషయం ఫోన్‌లో చంద్రుడికి చెబితే — "పోనీలేవోయ్ ! నేను చేసుకుంటానుగా" అని చెప్పిన చంద్రుడు అనిత స్కూలుకి వెడుతున్నా ఇంతవరకూ చేసుకోనేలేదు.

"భ్రూణ హత్య పాపమే" అనేది అత్త. చంద్రుని వీర్యకణం నాలోకి ప్రవేశించకపోతే నాలోని అండం మెన్సస్ రూపంలో బయటికి వచ్చేస్తుంది.

వీర్యకణంతో చేరి భ్రూణంగా మారడం యాధృచ్ఛికం. యాదృచ్ఛికాన్ని సరిచేసుకోవడంలో పాపం ఏముంది?.

నేను వద్దనుకున్న నాలో ఉన్న భ్రూణాన్ని తొలగించుకునే తీరుతాను. ఎవరు వద్దన్నా వినను. పిండాల్ని మొయ్యడంలోనే నా జీవితం కరిగించుకోను. నా కంటూ ఎన్నో... ఎన్నెన్నో

అమ్మ, పిన్నులకి మల్లే పన్నెండు

భ్రూణాల్ని మొయ్యడం నా వల్ల కాదు. ఇద్దరూ పందేలు వేసుకుని కన్నట్లు చెరో డజను మందిని కన్నారు.

పాపం అమ్మ, పిన్ని ఇద్దరూ అక్కరలేని పిండాల్ని మొయ్యడంలోనే కరిగిపోయారు.

మూడో తమ్ముడు పుట్టే నాటికే ఫామిలీ ప్లానింగ్ పద్ధతులు బాగా ప్రచారంలోకి వచ్చాయి. ముగ్గురు ఆడ, ముగ్గురు మగని కనేప్పటికే అమ్మ నడుములు విరిగిపోయినయ్యి. పాపం ! అమ్మ ఏం చెయ్యగలదు. నిస్సహాయురాలు. అమ్మతోటి వాళ్లు ఎంతోమంది ఆపరేషన్లు చేయించుకుని ఏటా బాలింత తనాలకి ఫుల్‌స్టాప్ పెట్టేస్తే అమ్మ ఎనిమిదో భ్రూణాన్ని మోస్తోంది.

అమ్మ ప్రతీ తడవా ఆపరేషన్ చేయించుకుంటానంటే నాన్న పడనిచ్చేవాడు కాదు.

"టాట్... వీల్లేదు. సంపాదించి పెట్టి పోషించేవాడిని నే నుండగా కనడానికి నీకేం తీపరం" అని తిట్టి కొట్టినంత పని చేసేవాడు.

ఎంత అహంభావం నాన్నకి. ఆయన మోసి ప్రసవవేదన భరించి కని ఉంటే ఎంత తీపరం అనేది తెలిసేది.

పిన్నిది మరీ ఘోరం. బాబాయికి తెలీకుండా పదమూడో భ్రూణాన్ని నాటు మంత్రసాన్నీ చేత తీయించుకుంది. అది ఉత్త పిండాన్ని మాత్రం తీసెయ్యలేదు. భ్రూణంతోపాటు పిన్ని ప్రాణాల్ని తీసేసింది.

మగాళ్లు మాత్రం తమ తెలివితేటలు, సామర్థ్యాన్ని సార్థకం చేసుకుని గుర్తింపబడుతున్నారు. దేశ విదేశాలలో ఓహో అనిపించుకుంటున్నారు.

ఆడవాళ్లు మాత్రం ఎంత ఇంటెలిజెంట్ అయినా మగాడి వీర్యకణాలను మొయ్యడంలోనే వృధా అయిపోతున్నాయి.

అట్లా ఆలోచిస్తూ ఆలోచిస్తూ నందిత నిద్రలోకి జారిపోయింది.

మర్నాడు పొద్దున స్టేట్స్ నుంచి వచ్చిన అక్కయ్య తనకి సపోర్టు చేస్తుందని ఆశపెట్టుకున్న నందితకి నిరాశే అయింది.

అక్క వస్తూనే — "ఏమే నందీ ! నీ కివేం పాడుబుద్ధులే. మూడో బిడ్డనే అబార్షన్ చేయించుకుంటానంటున్నావట" అన్న అక్క మాటలకి నందితకి నీరసం వచ్చేసింది. అక్క అంతటితో ఆగలేదు.

"భారతదేశంలో ఎవరికీ ఫీటస్ హక్కులే

మిటో తెలియవే. అందుకే అందరూ అంత తొందరగా తేలికగా అబార్షన్లు చేయించుకో గలుగుతున్నారు.

"అదే మా దేశంలో అయితేనా.. అమ్మో.. ఇంకేమైనా ఉందీ..." పెద్ద ఆ దేశంలో పుట్టి పెరిగినట్లు.

అక్క చెప్పదల్చుకునేదేదో చెప్పనీ అని ఏం మాట్లాడకుండా వింటోంది.

"అసలు అబార్షన్ చట్ట ప్రకారం నేరం. పెళ్లి అయినా, కాకపోయినా డేటింగ్‌లలోనో రేప్ వల్ల వచ్చిన ఎట్లాంటి గర్భాలనైనా విఛ్ఛేదనం చేసుకోకూడదు. మత ప్రకారం పాపం.

"చట్ట విరోధంగా ఎవరైనా గర్భపాతం చేసుకుంటే ఆ స్త్రీ మీద క్రిమినల్ కేసు పెడతారు.

"ప్రో అబార్షన్ చట్టం కింద కోర్టు అబార్షన్ చేయించుకున్న స్త్రీకి కోర్టు శిక్ష విధిస్తుంది.

"క్రిష్టియన్ మతంలో భ్రూణ హత్య మహా పాపం."

ఆపైన వినలేక పోయింది నందిత.

"అంతటితో ఆపవే అక్కయ్యా! మీ దేశంలోని చట్టాలు, న్యాయాలు, ధర్మాలు, హక్కులు, పాపాలు, పుణ్యాలు...

"కడుపులోనే ఇంకా పూర్తిగా ఓ ఆకారం లేని రెండంగుళాలు కూడా ఎదగని భ్రూణానికున్న హక్కులు, పరిపూర్ణంగా మనిషై ఈ ప్రపంచంలోకి వచ్చి కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్న ఆడదానికి లేవుటే?

"ప్రోలైఫ్‌ట.... ప్రోలైఫ్... ఏం దిక్కుమాలిన ప్రో లైఫే....?

"ఆడ, మగ అనే తేడా లేకుండా కలిసిమెలిసి తిరగడం తప్పులేని మీ దేశంలో ఇంత భయంకరమైన చట్టమా.. స్త్రీల పాలిట.

"కని అనాథలగా వదిలెయ్యడం మాత్రం పాపం కాదూ. రెండు నిముషాలు ఆడదానితో సుఖం అనుభవించి ఆ పుణ్యాత్ముడు పారిపోతాడు. భ్రూణ కారకుడైన మగాడిని పట్టుకుని శిక్షించేందుకే చట్టాలు లేవు. కానీ... కానీ...

"ఏ పాపం ఎరగని స్త్రీని మాత్రం ఎవరో వెధవ ఆమెలో నాటిన విష బీజాన్ని నాశనం చెయ్యకూడదు. తొమ్మిది నెలలు మోసి కనే తీరాలనే చట్టం ఆడవాళ్ల పాలిట మహా క్రూరమైన చట్టం. న్యాయ దేవతే న్యాయాన్ని చంపేసినట్లుగా ఉంది ప్రో అబార్షన్ చట్టం.

"అట్లాంటి భయంకరమైన చట్టాలు మా దేశానికి తీసుకురాకు తల్లీ నీకు పుణ్యముంటుంది.

"భారతదేశం కర్మభూమి అయినప్పటికీ స్త్రీలకు కాస్త వ్యక్తి స్వాతంత్రం ఉంది."

అక్కయ్య అట్లా వెళ్లిందో లేదో అత్తగారు ఆనందపడుతూ దిగింది.

ఆమె కోడలిని చూస్తూ "అమ్మా నందితా! మళ్లీ నెల తప్పావుటగా. చాలా సంతోషం. ఈసారి తప్పకుండా మనవడే పుడతాడని శాంత చెప్పిందే అమ్మా!"

ఓహో ఈవిడకు కొరియర్‌లో విషయం తెలిసిపోయిం దన్నమాట. ముగ్గురు కూతుళ్ల తర వాత పుట్టిన ఏకైక పుత్రుడు చంద్రుడు.

కూతుళ్లు ముగ్గురికీ ముగ్గురేసి కొడుకులున్నా వంశం నిలిపే కొడుకు కడుపున కొడుకు పుట్టాలని ఆమె కోరిక.

"సారీ మీ కోరిక నెరవేరద"ని చెప్పి పంపించేసింది నందిత.

ఆ రోజు నందిత లాబ్‌లో ఏదో ప్రయోగం చేస్తోంది. ఉన్నట్లుండి కడుపులో తిప్పి తల తిరిగినట్లయింది. వెలిగించిన టెస్ట్ లాంప్ ఆర్పేసి లేడీస్ రూమ్ కొచ్చి కూర్చుంది.

ఇంతగా అభివృద్ధి చెంది ఎన్నింటికో మందులు కనిపెట్టిన వైద్యం ఆడవాళ్ల నీ వేవిళ్ల బాధ నుంచి తప్పించే మందు కనిపెట్టలేకపోయింది.

అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిజంగా అద్భుతమైంది.

అల్ట్రా సౌండ్ వేవ్స్ గర్భస్థ శిశువు స్థితిగతులను తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతున్నాయి.

మానవుడు ప్రతిదీ ప్రకృతి నుంచే తెలుసుకున్నాడు. అట్లాగే అల్ట్రా సౌండ్ తరంగాలు కళ్లు కనిపించని గబ్బిలం నుంచే నేర్చుకున్నాడు.

కళ్లు కనిపించని గబ్బిలం తను పయనించే మార్గంలోనీ అడ్డంకులు తెలుసుకునేందుకు ఎదురుగుండా శబ్ద తరంగాలను పంపి మార్గం తెలుసుకునే పద్ధతే మానవుడు అల్ట్రా సౌండ్‌గా కనిపెట్టాడు.

శబ్ద తరంగాలను తల్లి గర్భం మీది నుంచి లోపలి శిశువు మీదికి పంపి టీవీ స్క్రీన్ మీద పడిన వేవ్స్ మూలంగా గర్భస్థ శిశువు స్థితిగతులను తెలుసుకుంటారు డాక్టర్లు.

శిశువులో ఏదైనా లోపం ఉంటే చెయ్యగలిగిన లోపం అయితే సరిచేస్తారు. లేదంటే అబార్షన్ చేస్తారు.

ఆ మధ్య ఏదో పేపర్లో చదివాను. ఒక స్త్రీ గర్భంలోని శిశువుకి హార్ట్‌లో ట్రబుల్‌ని తెలుసుకున్న డాక్టర్లు గర్భస్థ శిశువుకే గుండె ఆపరేషన్ చేశారుట.

పరమాద్భుతం!

అనుకుంటున్న నందితకి కడుపులో తిప్పడం ఎక్కువైపోయి వాంతి చేసుకుంది. స్టూడెంట్‌ని ఎక్స్‌పరమెంట్‌ని చెయ్యమని చెప్పి ఇంటి కొచ్చేసింది.

హాల్లో సోఫాలో కూర్చుని పేపర్ చదువుతున్నాడు చంద్రుడు.

నందిత వెళ్లి భర్త పక్కన కూర్చుంది. ఆమెలోని బాధ అంతా భర్త మీద కోపంగా మారింది.

"చంద్రూ! అనితకి ఏడాది వెళ్లినప్పటి నుంచీ, మళ్లీ నేను మెన్సెస్ అయిన దగ్గరనుంచీ మొత్తుకుంటూనే ఉన్నాను.

"అనిత స్కూలు కెళ్లడం మొదలుపెట్టి ఏడాది దాటింది కానీ నువ్వు మాత్రం ఆపరేషన్ చేయించుకోనేలేదు.


"అదిగో ఇదిగో అంటూ వాయిదా వేసిన ఫలితం ఇప్పుడు నేను అనుభవిస్తున్నాను."



## కనువిందుగా ముగ్గురు హీరోయిన్లు

సాగర్ దర్శకత్వంలో కృష్ణ హీరోగా నటిస్తున్న 'జగదేక వీరుడు'లో ముగ్గురు హీరోయిన్లు కనువిందు చేయబోతున్నారు. సౌందర్య, ఇంద్రజ, ప్రేమ తమ అందాలతో యువత హృదయాల్లో గిలిగింతలు పెట్టటం తథ్యం. ఖర్చుకు వెనుకాడకుండా ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని చేస్తున్నట్లు నిర్మాతలు సి.బి.మౌళి, సి హెచ్.సుధాకర్‌బాబు చెప్పారు.

ఎస్.ఆర్ (హైదరాబాదు)



దెబ్బ

పర్వతాలు: నీ ముఖం మీద ఆ దెబ్బేంటీ?
పానకాలు: అప్పారావ్ కొట్టాడు.
పర్వతాలు: దేనితో, ఎందుకూ?
పానకాలు: నా బాకీ ఇమ్మని అడిగా — కోపం వచ్చి చిల్లర అంతా నా మొఖం మీద కొట్టి వెళ్లాడ్లే!

యు. చిట్టిబాబు (కొత్తగూడెం)

"సారీ డియర్ !" పేపరు మడిచి టీపాయ్ మీద పడేస్తూ అన్నాడు చంద్రుడు.

"సారీ అంటే చేసిన తప్పు సరైపోతుందా? అక్కడికీ నేను ఎంతో జాగ్రత్తగా ఉన్నాను. కొన్నాళ్లు లూపు వేయించుకున్నాను. సేఫ్ పీరియడ్ బాగా గుర్తు పెట్టుకుని ఆ వారం రోజులు నీ మొహం కూడా చూసేదాన్ని కాదు.

"ఒక్క ఆపరేషన్ తప్ప మరే పద్ధతులూ నూటికీ నూరుపాళ్లు నమ్మదగినవి కావు" అని డాక్టర్లు చెబుతూనే ఉన్నారు.

"సారీ... సారీ డియర్ ! రేపే ఆపరేషన్ చేయించుకొస్తాను."

"హుష్.. అని మాంత్రికుడు మాయం చేసినట్లు నువ్వు సారీ చెప్పగానే నా కడుపులోని పిండం మాయం అయిపోతుందా?

"ఓ వారం జకార్తాలో మీటింగు. ఇంకో వారం రోమ్, హాలెండ్, ఫ్రాంక్‌ఫర్టులో సెమినారు ఇట్లా ఎప్పుడూ విదేశాలకు ఎగిరిపోతూంటావు. నేను కావాల్సి వచ్చినప్పుడు ఎప్పుడో వచ్చి ఆ రెండు నిముషాలు సుఖం అనుభవిస్తావు. నేను ఏ కాస్త నిర్లక్ష్యంగా ఉన్నా ఇదిగో ఇది ఫలితం... నేను మాత్రం అనుభవిస్తున్నాను.

"నేను మాత్రం వచ్చిన బంగారం లాంటి అవకాశాలు అన్నీ నీ వీర్యకణాలు నాలో చేరటం వల్ల పోగొట్టుకున్నాను.

"ఈసారి వచ్చిన జపాన్ ఛాన్స్ మాత్రం వదులుకోను. వీసా రెడీ. టిక్కెటు రెడీ అయినాయి. ఇప్పు డీ భ్రూణం మూలంగా జపాన్ వెళ్లడం మానను.

"ఆడవాళ్లం మీ పిల్లల్ని కంటున్నామని అలుసు తీసుకుని మమ్మల్ని పైకి రానీయకుండా అణగదొక్కుతున్నారు.

"స్త్రీలు ఎంతటి తెలివితేటలు కలవారైనప్పటికీ ప్రకృతికి తలవంచి మాతృత్వం వహించాలి కనక వారిని గర్భవతులుగా మార్చి వాళ్ల తెలివితేటల్ని కేవలం మాతృత్వ భారానికే బలి చేస్తున్నారు.

"పేరుకు మాత్రమే మనం జీవిత భాగస్వాములం. కానీ పేరు ప్రఖ్యాతులు, కీర్తి గొప్పతనం మాత్రం నీ ఒక్కడికే సొంతం. అందులో నాకు భాగం లేదు. నేను నీ భ్రూణాల్ని మొయ్యడంలోనే బతుకు సార్థకం అనుకోవాలి అంతేగా?

"విదేశాలు వెళ్లాలి, కొత్త కొత్త వెన్నో కనిపెట్టాలని నాకూ ఉంది. అవి నీ ఒక్కడి సొంతం కావు."

భార్య అనే మాటలన్నీ శాంతంగా వింటున్నాడు చంద్రుడు.

చంద్రుడు మామూలు పురుషుడు కాడు, పుణ్యపురుషుడు. సగటు మగాడైతే ఈపాటికి భార్య జుట్టు పట్టుకు వంగదీసి వీపు మీద ఫడేల్ ఫడేల్ మని గుద్దేవాడు. కాని చంద్రుడు తననే తిట్టుకున్నాడు తన అశ్రద్ధకి. ఇంక ఎంత మాత్రం ఆలస్యం చెయ్యకూడ దనుకున్నాడు.

ఆ రాత్రి నందితకి నిద్రలో విచిత్రమైన కల.

చిన్న బిందువు ఆమెలో ప్రవేశించి వామనుడు బయటికొచ్చి త్రివిక్రమునిలా పాతాళానికి అణుస్తున్నట్లు కలగని ఉలిక్కిపడి లేచి కూర్చుంది.

నే నేమిటి ఇంత విచిత్రంగా ఆలోచిస్తున్నాను. మాతృత్వమే ఆడదాని జన్మ సార్థక్యం అని అన్నారే. కన్నమ్మకే వాపు అన్నమ్మకే వాపు అన్నారు. అవేవీ నాకు లేవా.

అ... ఆ... అట్లా చెప్పి చెప్పి ఆడవాళ్ల బ్రెయిన్ వాష్ చేశారు. లేకపోతే డజన్ల కొద్దీసంతానాన్ని ఎట్లా కంటుంది.

రేపే ముహూర్తం అనుకుని మళ్లీ పడుకుని నిద్రపోయింది నందిత.

చంద్రిక నందితకి అబార్షన్ చెయ్యడానికి చాలా బాధపడింది.

"ప్లీజ్ చంద్రీ ! బాధపడకు. కడుపులోంచి భ్రూణాన్ని తొలగించే ఈ ప్రక్రియ చాలా బాధాకరమైనదే.

"ఇకపైన మళ్లీ ఎప్పుడూ నీ కిట్లాంటి పరిస్థితి రాదని గ్యారంటీ ఇస్తున్నాను.

"చంద్రుడు రేపు మధ్యాహ్నం గౌతమ్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు."

అయిపోయింది. నందిత కడుపులోంచి భ్రూణాన్ని తీసేసింది చంద్రిక.

సోమవారం లాబ్‌కి వచ్చిన నందితను చూస్తూనే "మిస్‌కారీ అయిందిటగా !" అని అడిగింది శాంత.

"కారీ మిస్ అవలేదు. నేనే కావాలనే కారీని మిస్ చేయించుకున్నాను" అన్న నందితను వింతగా చూసింది శాంత.

మూడు తరాలుగా మేనరికాలు చేసుకున్న శాంతకి మూడు పిండాలుకి అంగవైకల్యం ఏర్పడింది. అల్ట్రా సౌండ్ స్కానింగ్‌లో తెలుసుకున్న డాక్టర్లు మూడో నెల రాకముందరే అబార్షన్ చేశారు.

అది చెప్పకుండా కడుపులు పోయాయని చెప్పేది.

"వచ్చిన కడుపు పోగొట్టుకోవడం పాపం కదూ నందిత గారూ ! ఎందుకు పోగొట్టుకున్నారు?

"నారు పోసిన వాడు నీరు పొయ్యడూ?"

"పొయ్యడు. నారు దేముడా పోశాడు. దేముడు నారు నేను పొయ్యలేదు. నీరు నే నెందుకు పోస్తాను. అనే వానలు కురవకుండా చేస్తున్నాడు. రైతు లందరూ నారు పోసుకుని నీరు కోసం నెత్తిన చేతులు పెట్టుకుని ఆకాశం వైపు చూస్తున్నారు. వానలు కురవక పోసిన నారు ఎండిపోయింది."

"దేము డిచ్చిన పిల్లల్ని వద్దన కూడదే."

"ఆ... ఆ... ఇస్తాడిస్తాడు. దేముడి కింకేం పనిలేదు. పిల్లల్ని ఇస్తూండడమే పని. దేము డిస్తున్నాడని తీసుకోవడానికి నా కింకేం పని లేదనుకున్నావా? నువ్వు ఇచ్చిన వాళ్లని నువ్వే తీసుకోమని మళ్లీ ఆ దేముడుకే ఇచ్చేశాను" అన్న నందిత మాటలకి శాంత ఆశ్చర్యంగా 'ఇదేం చోద్యం' మనస్సులో అనుకుని బుగ్గలు నొక్కుకుంది.

◆

## బాలీవుడ్ బాణీ



### అదీ షారూఖ్ స్టైల్!

ఈ మధ్య బాలీవుడ్‌లో ఒక వింత అలవాటు వచ్చి చేరింది. అదేమిటంటే వేషాలున్నా, లేకపోయినా హీరోలు, హీరోయిన్లు తమ పారితోషికాలను అమాంతంగా పెంచి నిర్మాతలను ముప్పుతిప్పలు పెట్టడం! ఇప్పటివరకు అమితాబ్ తప్ప మరొకరు చేరుకోలేని శిఖరానికి తాను ఎదిగానని అనుకుంటున్నాడేమో, షారూఖ్ ఖాన్ కూడా 25 లక్షల నుంచి తన రేటు కోటి రూపాయలకు పెంచేశాడు. కొత్తగా షారూఖ్‌తో సినిమాలు తీయాలనుకున్న పదిమంది దర్శక నిర్మాతలు ఈ నిర్ణయంతో ఖంగుతిన్నప్పటికీ హీరో అడిగినంతా ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు. అదీ ఒకే ఒక షరతుమీద — చెప్పిన సమయానికి వచ్చి చెప్పినట్లు సినిమా పూర్తి చేయాలి. ఇంతకూ ఖాన్‌గారికి డబ్బు మీద ఒకేసారి ఆశ ఎందుకు పెరిగిందంటే, బాంద్రాలో కొన్ని కోట్లు పెట్టి ఓ ఖరీదైన అపార్ట్‌మెంట్ కొంటున్నాడు. కూటి కోసం ఈ పాట్లన్నమాట! బాగుంది!

మసూద్ అన్సారి